## 67వ అధ్యాయం

# ٦٧ـ بَابُ كَرَاهِيَةِ تَمَنِّي الْمَوْتِ بِسَبَبِ ضُرٍّ نَزَلَ بِهِ وَلَا بَأْس بِهِ لِخَوْفِ الفِتْنَةِ فِي الدِّينِ

# ఆపదలు వచ్చిపడినప్పుడు చావుని కోరుకోవటం అవాంఛనీయం, ధర్మంలో ఉపద్రవాలు తలెత్తినప్పుడు మాత్రం అలా కోరుకోవడంలో తప్పులేదు

٥٨٥ـ عَنْ أبي هُريرة رضيَ اللهُ عنه أنَّ رسُولَ اللهِ ﷺ قال: «لا يَتَمَنَّى أَحَدُكُم المَوْتَ إمَّا مُحسناً، فَلَعَلَّهُ يَزْدَادُ، وَإمَّا مُسِيئاً فَلَعَلَّهُ يَسْتَعْتِبُ» متفقٌ عليه، وهذا لفظ البخاري. وفي روايةٍ لمسلم عن أبي هُرَيْرَةَ رضيَ اللهُ عنه عن رسُولِ اللهِ ﷺ قال: «لا يَتَمَنَّيَنَّ أَحَدُكُمُ المَوْتَ، وَلا يَدْعُ بِهِ مِنْ قَبْلِ أَنْ يَأتِيَهُ؛ إنَّهُ إذَا ماتَ انقَطَعَ عَمَلُهُ، وَإنَّهُ لا يَزِيدُ المُؤْمِنَ عُمْرُهُ إلَّا خيراً».

585. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీలో ఎవరూ (కావాలని) చావుని కోరుకోరాదు. ఎందుకంటే ఒకవేళ అతను మంచివాడైతే (బ్రతికుంటే) మరిన్ని మంచిపనులు చేసుకోగల్గుతాడు! లేదా అతను చెడ్డవాడయినా (ముమ్ముందు) పశ్చాత్తాపం చెందగలడు! *(బుఖారీ - ముస్లిం)*

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో అబూ హురైరా (రజి) గారి కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీలో ఎవరూ చావుని కోరుకోరాదు. అది రాకమునుపే దానికోసం ప్రార్థించరాదు. ఎందుకంటే చావుతోటే అతని కర్మల పరంపర ఆగిపోతుంది. ఒక విశ్వాసి ఆయుష్షు పెరిగితే దాని వల్ల అతనికి లాభమే (గాని నష్టం లేదు).

*(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని ప్రార్థనల ప్రకరణాలు)*

## ముఖ్యాంశాలు

పై రెండు హదీసులు మనిషి చావుని కోరుకోరాదని చెబుతున్నాయి. విశ్వాసులైన వారికి ఎక్కువ ఆయుష్షు లభిస్తే అది వారికి అన్నివిధాలా ప్రయోజనకరమే. విశ్వాసులు ఎంత ఎక్కువ కాలం బ్రతికితే అన్ని ఎక్కువ పుణ్యకార్యాలు చేసుకుంటారు. ఒకవేళ పొరపాటున ఏదైనా తప్పు జరిగిపోయినా తిరిగి పశ్చాత్తాపం చెందుతారు. కనుక విశ్వాసులు తమకు లభించిన ఆయుష్షును సువర్ణావకాశంగా భావించి వీలైనంత ఎక్కువగా పుణ్యాలు చేసుకోవటానికి ప్రయత్నించాలి.

586. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీలో ఎవరూ కూడా తనకేదయినా నష్టం కలిగినప్పుడు చావుని కోరుకోరాదు. గత్యంతరం లేదనుకుంటే ఇలా వేడుకోవాలి :

"అల్లాహుమ్మ అహ్యినీ మాకానతిల్ హయాతు ఖైరన్ లీ, వ తవప్ఫనీ ఇజా కానతిల్ వఫాతు ఖైరన్ లీ." "దేవా! జీవితం నా పాలిట ప్రయోజనకరమైనంతవరకూ నన్ను సజీవంగా ఉంచు, ఒకవేళ మరణమే నాకోసం మేలయితే అప్పుడు నాకు మరణాన్ని ప్రసాదించు." *(బుఖారీ - ముస్లిం)*

٥٨٦ـ وعن أنسٍ رضيَ الله عنه قال: قَالَ رسُولُ اللهِ ﷺ: «لا يَتَمَنَّيَنَّ أَحَدُكُمُ المَوْتَ لِضُرٍّ أَصَابَهُ، فَإِنْ كَانَ لا بُدَّ فَاعِلاً، فَلْيَقُلِ: اللَّهُمَّ أَحْيِنِي مَا كَانَتِ الحَيَاةُ خَيْراً لِي، وَتَوَفَّنِي إِذَا كَانَتِ الوَفَاةُ خَيْراً لِي» متفقٌ عليه.

*(సహీహ్ బుఖారీలోని వ్యాధిగ్రస్తుల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ప్రార్థనల ప్రకరణం)*

587. హజ్రత్ ఖైస్ బిన్ అబూ హాజిం (రహ్మ.లై) కథనం: మేము ఖబ్బాబ్ బిన్ అరత్ (రజి)ని పరామర్శించేందుకు ఆయన ఇంటికి వెళ్ళాం. ఆ సమయంలో ఆయన (ఏదో వ్యాధికి

٥٨٧ـ وعَنْ قَيسِ بنِ أبي حازم قَالَ: دَخَلْنَا عَلَى خَبَّابِ بنِ الأَرَتِّ رضيَ اللهُ عنهُ نَعُودُهُ وَقَدِ اكْتَوَى سَبْعَ كَيَّاتٍ

فقال: إنَّ أَصْحَابَنَا الَّذينَ سَلَفُوا مَضَوْا، وَلَمْ تَنقُصْهُمُ الدُّنْيَا، وَإِنَّا أَصَبْنَا مَا لا نَجدُ لَهُ مَوْضِعاً إلَّا التُّرَابَ وَلَوْلا أَنَّ النَّبيَّ ﷺ نَهَانَا أَنْ نَدْعُوَ بِالمَوْتِ لَدَعَوْتُ بِهِ، ثُمَّ أَتَيْنَاهُ مَرَّةً أُخرَى وَهُوَ يَبْنِي حَائِطاً لَهُ، فقال: إنَّ المُسْلِمَ لَيُؤْجَرُ في كُلِّ شَيْءٍ يُنْفِقُهُ إلا في شَيْءٍ يَجْعَلُهُ في هٰذَا التُّرَابِ. متفقٌ عليه، وهذا لفظ رواية البخاري.

చికిత్సగా) ఏడు వాతలు పెట్టించుకొని వున్నారు. అప్పుడాయన మాతో మాట్లాడుతూ ఇలా అన్నారు :

"మన పూర్వీకులైన సహచరులు గతించి పోయారు. వారు ప్రపంచంలో జీవించినా వారి పుణ్యంలో మాత్రం ఎలాంటి లోటు ఏర్పడలేదు. (కారణం వారు ఇహలోకపు భాగ్యాల్ని అనుభవించ లేదు). కాని ఇప్పుడు మనకు ఎన్నో సిరిసంపదలు కలిగాయి. వాటిని భవన నిర్మాణాల్లో ఉపయోగించటం తప్ప ఖర్చుపెట్టటానికి మనకు వేరే మార్గం కనిపించటం లేదు. దైవప్రవక్త (సల్లం) చావును కోరుకోవద్దని మనకు తాకీదు చేశారు. లేకపోతే నేను తప్పకుండా చావుని కోరుకునేవాణ్ణి."

రెండోసారి మేమాయన్ని పరామర్శించ టానికి వెళ్ళినప్పుడు ఆయన ఏదో గోడ కట్టే పనిలో ఉన్నారు. మమ్మల్ని చూసి ఆయన, "విశ్వాసి దేనికోసం డబ్బు ఖర్చుపెట్టినా అతనికి పుణ్యం లభిస్తుంది. కాని ఈ మట్టి (నిర్మాణాల) కోసం ఖర్చుపెడితే మాత్రం అతనికి పుణ్యం లభించదు" అని అన్నారు.

(బుఖారీ - ముస్లిం, వాక్యాలు బుఖారీవి).

*(సహీహ్ బుఖారీలోని వ్యాధిగ్రస్తుల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని దైవధ్యానం, ప్రార్థనల ప్రకరణం).*

## ముఖ్యాంశాలు

పూర్వ కాలంలో కొన్ని రోగాలకు చికిత్స నిమిత్తం శరీరంమీద వాతలు పెట్టించుకునేవారు. సదరు హదీసులో దైవప్రవక్త అనుచరులు ఖబ్బాబ్ (రజి) కూడా తన శరీరం మీద ఏడుచోట్ల వాతలు పెట్టించుకున్నారని తెలుస్తోంది. అయితే చికిత్స నిమిత్తమయినా ఈ విధంగా శరీరం మీద వాతలు పెట్టటం ఎంతవరకు సమంజసం? దీనిగురించి దైవప్రవక్త(సల్లం) బోధనలు చెప్పేదేమిటంటే ఇతర చికిత్సావిధానాలు, మందులు ఉన్నప్పుడు ఈ విధంగా శరీరం మీద వాతలుపెట్టే చికిత్సను ఆశ్రయించకుండా ఉండటమే మంచిది.

"ఈ మట్టికోసం ఖర్చుపెడితే పుణ్యం లభించదు" అంటే అవసరానికి మించి భవన నిర్మాణపు పనుల్లో డబ్బు ఖర్చుపెడితే దానివల్ల పుణ్యం లభించదని భావం. మనిషికి తలదాచుకోవటానికి, ఎండకు వానకు చలికి తట్టుకోవటానికి, క్రూరమృగాల నుంచి సురక్షితంగా ఉండటానికి ఒక ఇల్లు ఎంతైనా అవసరం. అది మనిషి జీవితపు కనీస అవసరం. కనుక పై హదీసులో వచ్చిన హెచ్చరిక కేవలం అవసరానికి మించిన భవన నిర్మాణాలపై అవసరానికి మించి ఖర్చు చేయటానికి మాత్రమే సంబంధించినది. శోచనీయమైన విషయం ఏమిటంటే ఈ రోజుల్లో ముస్లింల సంపద మొత్తం వివాహ వేడుకల సందర్భంగా అనవసరమైన ఆచారాల పేరిట దుబారాగా ఖర్చవుతోంది లేదా పెద్ద పెద్ద భవంతులు, ఎత్తయిన మేడలు కట్టడంలో ఖర్చవుతోంది!